
**శ్రమైక జీవన సౌందర్యం, వికేంద్రీకరణ, అహింస, నిరాడంబరత అనే ఖాదీ మూల సూత్రాల విషయంలో రాజీ లేకుండా సామన్య ప్రజలకు సైతం అందుబాటు ధరల్లో, ఆకర్షణీయంగా ఖాదీ వస్త్రాలను అందించడమే మన ముందున్న ప్రధాన సవాలు. ప్రజల్లో ఖాదీ అనుకూల మానసిక స్థితిని ప్రోది చేయడం, ఖాదీనే వినియోగించాలనే మానసిక స్థితికి చేరుకోవడం కూడా ఎంతో అవసరం.**

# ఖాదీ వినియోగం.. కావాలి సఫలం

గ్రూప్-1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే



- మనందరిలో ఖాదీ భావన, అందరం ఒక్కటే అన్న భావన పాదుకోవాలని గాంధీజీ ఆశించారు. ఖాదీ అనేది శరీరాన్ని కప్పే గుడ్డ పీలిక కాదు. అదొకతత్వం, అందరూ ఆచరించదగిన ఒక జీవన విధానం. 1917లో చంపారన్ సత్యాగ్రహం సమయంలో గాంధీజీ, భిల్వార గ్రామం లో ఒక మహిళను కలిశారు. ఆమెతో మాట్లాడుతున్న సమయంలో ఆ మహిళకు మార్చుకోవడానికి మరో చీర లేదని తెలుసుకున్నారు.
- ఇక్కడ మనం ఒకసారి చంపారన్ సత్యాగ్రహం అంటే ఏమిటో, ఎందుకు జరిగిందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.
- బట్ట నేయడానికి మూలాధారమైన పత్తి పంట పండించే రైతుకు కప్పుకోవడానికి చారెడు బట్ట లేకపోవడం అనే దయనీయ స్థితి నుంచి చంపారన్ సత్యాగ్రహం ప్రారంభమైంది. ఒకప్పుడు మనం పత్తి పంట పండించడంలో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం. అయినా మన రైతులకు అదే పత్తితో నేసిన వస్త్రం కరువైంది.
- మన దేశంలో పండిన పత్తి పంట అంతా ఇంగ్లండ్‌కు ముడి సరకుగా తరలిపోయింది. అక్కడ మాంచెస్టర్ లేదా లాంక్ షైర్‌లలో వస్త్రంగా తయారై మన దేశానికి దిగుమతి అవుతూ వచ్చింది.
- గాంధీజీ కూడా స్పిన్నింగ్, నేత ఒక సంస్కృతిగా వెలసిల్లిన ప్రాంతం నుంచే వచ్చారు. వస్త్ర సృష్టిలో ఎంతో ఘన చరిత్ర మనది.
- ఆ గత చరిత్ర ఎటు పోయింది? బ్రిటిష్ పాలకులు దాన్ని మాయం చేశారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, భారత్‌తో పాటు భారత ఉపఖండం మొత్తంలో వ్యాపార, వాణిజ్యాలను కబళించి, శాసించడం ప్రారంభమైన తర్వాత అవసరాల కోసం బ్రిటిష్ పాలకులు గ్రామీణ భారత దేశంలోని వస్త్ర సంస్కృతిని నాశనం చేశారు.

### ఘనమైన గత వైభవం

- అనువంశికంగా వచ్చిన భారతీయ వస్త్ర విజ్ఞానం వస్త్ర ప్రపంచానికి తలమానికంగా నిలిచింది. భారతీయ నేతగాళ్లు నేసిన నీలి రంగు నూలు వస్త్రం, ఇక్కత్ ఫరాహూ సమాధుల్లో కనిపించింది.
- గులాబీ రంగులు అద్దిన వస్త్రాలు మొహంజోదారోలో వెలుగుచూశాయి. ఈ వస్త్రాలను గ్రీకు, రోమన్ వ్యాపారులు భారత ఉపఖండం సృష్టించిన అద్భుత సృష్టిగా పేర్కొన్నారు.
- అజంతా, ఎల్లోరా చిత్రాల్లో కనిపించే ఎన్నో రంగులు, డిజైన్లు, ఇంకెన్నో అద్భుత ఆకృతులు గల వస్త్ర సంపద భారతీయ చేనేత వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది.
- మన దేశంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా ఆ ప్రాంతానికి చెందిన, ఆ ప్రాంతానికే ప్రత్యేకమైన వస్త్ర కళాసృష్టి కనిపించేది.
- నేతల్లో, రంగుల్లో, అద్దకాలు, ఆకృతుల్లో, ఎక్కడికక్కడ అదొక ప్రత్యేక కళగా ప్రపంచానికి మన దేశం వస్త్ర వెలుగులు పంచి ఇచ్చింది.
- ఒక్క మాటలో చెప్పాలంటే గతంలో వస్త్ర శాస్త్రంలో మన దేశం ప్రపంచానికే తలమానికంగా నిలిచింది.
- భారతీయ వస్త్ర కీర్తి, గౌరవం కన్ను కుట్టేలా చేసింది. చివరకు కొన్ని దేశాలు భారతీయ వస్త్రాల దిగుమతులపై నిషేధం విధించాయి.
- అనేక దేశాల రాజులు, చక్రవర్తులు మన దేశంలో చేతి మగ్గాలపై నేసిన వస్త్రాలను ధరించేవారు.
- అయితే ఆ తర్వాత వచ్చిన పారిశ్రామిక విప్లవం, ఇంగ్లండ్‌లో వెలిసిన పవర్‌లూమ్ పరిశ్రమ భారతీయ చేనేతను చిదిమేసింది. అదే సమయంలో ఇంగ్లండ్ ప్రభుత్వం తమ వలస వాద విధానాలకు అనుగుణంగా కొత్త చట్టాలు చేసింది.
- ఈ చట్టాలు మన దేశంలోనూ కొత్త వ్యాపార విధానాల అమలుకు అంకురార్పణ చేశాయి.

మన దేశంలో ఉత్పత్తి అయిన పత్తి మొత్తాన్ని కట్టకట్టి, అది కూడా తక్కువ ధరకు ఇంగ్లండ్‌కు ఎగుమతి చేయాలనే నిబంధనను విధించాయి.

- ఇంగ్లండ్‌లో తయారైన వస్త్రాలు భారతీయ మార్కెట్‌ను ముంచెత్తాయి. దీంతో భారతీయ చేనేత చేతులు విరిగిపోయాయి.
- లక్షలాది మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఎన్నో లక్షల కుటుంబాలు వీధుల పాలయ్యాయి.
- ఈ చట్టాలు, దాని పర్యవసానాలు భారతీయులు చేతితో వడికిన నూలుతో చేసిన వస్త్రాలకు మరణ శాసనంగా మారాయి. అలా కాల క్రమంలో భారతీయ సంప్రదాయ వస్త్ర విజ్ఞానం కాల గర్భంలో కలిసిపోయింది.

### ఖాదీ- ఆర్థిక వ్యవస్థ

- ఖాదీ ఉద్యమం గ్రామాల, ముఖ్యంగా గ్రామీణ మహిళల సాధికారతకు బాటలు వేసింది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడానికి కూడా ఖాదీ ఉద్యమం ఒక ప్రధాన కారణం.
- ఇందుకు సంబంధించి గాంధీజీ గ్రామాల్లో నివసించే 16 సంవత్సరాల వయస్సు నిండిన స్త్రీ, పురుష లందరికి, కుటీర లేదా ఇతర పరిశ్రమల్లో వారి వారి నైపుణ్యానికి, సామర్థ్యానికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించే వ్యవస్థ ఏర్పడే వరకు లేదా గ్రామీణ ప్రజలకు అన్ని సదుపాయాలు గల పట్టణాలను నిర్మించే వరకు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే లక్షలాది మందికి ఖాదీ ఒక్కటే నిజమైన ఆర్థిక వనరు. అందుకే ఖాదీ ఎంతకాలమైనా కొనసాగాలనే ఉద్దేశంతోనే వనరు అనే మాటను ఉపయోగించానని గాంధీజీ అన్నారు.
- ఉత్పత్తి వికేంద్రీకరణ వల్ల ఆదాయ సమానత్వానికి అవకాశం ఏర్పడుతుంది. సంపదను సృష్టించిన తర్వాత దాన్ని సమానంగా పంపిణీ చేయడం సాధ్యం కాదని రాజాజీ అన్నారు.
- అందుకు సంపద సృష్టించిన వారు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించరు. కానీ సంపద సృష్టికి ముందే ఆదాయం సమానంగా పంపిణీ అయ్యేలా ఉత్పత్తి ప్రక్రియను రూపొందించుకోవచ్చు.
- ఖాదీ గ్రామీణ సౌర వ్యవస్థలో సూర్యుడు. ఆ సూర్యుని నుంచి వేడిని, శక్తిని పొందే అనేక ఇతర పరిశ్రమలు ఇతర గ్రహాలు. అది లేకుండా ఇతర పరిశ్రమలు అభివృద్ధి చెందలేవు.
- అయితే ఇతర పరిశ్రమల పునరుద్ధరణ జరగనిదే, ఖాదీ మరింత ప్రగతిని సాధించలేదని తన చివరి పర్యటనలో తెలుసుకున్నట్లు గాంధీజీ తెలిపారు.

### స్వాతంత్ర్యోద్యమానికి ప్రతీక

- గాంధీజీ సారథ్యంలో సాగిన స్వాతంత్రోద్యమానికి చరఖా ప్రతీకగా మారింది. జాతీయ వాదానికి ఖాదీ చిహ్నంగా నిలిచింది. ఈ ప్రతీకలు భారతీయ దృశ్యాన్ని మార్చివేశాయి. వలస వాదుల అధికారం, ప్రజా అధికారంగా రూపాంతరం చెందడాన్ని ప్రజలు చూడగలిగారు.
- ఒకప్పుడు సామాన్య ప్రజలు పోలీసులను చూస్తే భయపడేవారు. కానీ గాంధీజీ అహింసా వ్యూహాన్ని ముందుంచిన తర్వాత, 'ఖాదీ వస్త్ర ధారణలో ఉన్న వారిని చూసి పోలీసులు భయపడ్డారు.
- ఒక ఆర్థిక కార్యక్రమంగా ప్రారంభమైన ఖాదీ ఉద్యమం ఒక బలమైన రాజకీయ అస్త్రంగా మారింది.
- లీసా త్రివేది తమ పుస్తకం 'క్లోతింగ్-గాంధీన్ నేషన్'లో పేర్కొన్న విధంగా, 'ఖాదీ, వలసవాద పాలితులను, జాతీయ పాలితులుగా, జాతీయ పౌరులుగా మార్చివేసింది.
- నూతన వస్త్ర ధారణతో స్వదేశీ సమర్థకులు, మేధావులు, ఉన్నత వర్గాల వారు జాతీయ సమాజంలో భాగస్వాములు అయ్యేలా చేసింది.
- నూతన వస్త్రధారణ వలసవాద భావజాలానికే కాకుండా సంప్రదాయ అడ్డుగోడలకు కూడా సవాలుగా నిలిచింది. వారు సాధారణ శ్రామిక సూత్రాన్ని, స్వయం సామర్థ్యాన్ని, రాజకీయ సమాజం పునాదిగా గుర్తించారు.
- ఖాదీ అందరినీ సంపూర్ణ భారతీయులుగా మలచలేకపోయినా, వలసవాద, సంప్రదాయ అడ్డుగోడలను ప్రతి ఒక్కరు తిరస్కరించేలా చేసింది.
- వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమగా అభివృద్ధి చేయాలన్నదే ఖాదీ ఉద్యమ అంతిమ లక్ష్యం. ఈ ప్రయత్నం ఇంకా సఫలం కాలేదు. అది సఫలం కావాలంటే ఖాదీ వినియోగం గ్రామ గ్రామానికి విస్తరించాలి.



## ఖాదీ ఉద్యమం

- 'నేను 1908లో మొదటిసారిగా లండన్‌లో చరఖా చూశాను. దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందానికి సారథిగా నేను అక్కడికి వెళ్లాను. ఆ సందర్భంగా నేను చాలా మంది భారతీయ విద్యార్థులు, ఇతరులను కలిశాను. భారత్‌లో పరిస్థితులపై మేము సుదీర్ఘంగా చర్చించుకున్నాం. ఈ చర్చల సందర్భగా నాకు చరఖా లేనిదే స్వరాజ్యం సాధ్యం కాదనిపించింది. ప్రతి ఒక్కరూ నూలు వడకాలని, అది అవసరమని నాకు అనిపించింది. అయితే అప్పటికీ నాకు మగ్గానికి చరఖాకు మధ్య ఉన్న తేడా తెలియదు.
  -గాంధీజీ
- భారతీయుల వాస్తవ స్థితి గతులను స్వయంగా తెలుసుకునేందుకు గోఖలే సూచన మేరకు గాంధీజీ దేశంలో పర్యటించారు.
- గ్రామాల దయనీయ పరిస్థితులను స్వయంగా చూశారు. రైతులకు సంవత్సరంలో సగ భాగం ఎలాంటి ఉపాధి లేదు.
- చంపారన్ సంఘటన కూడా గాంధీజీపై ప్రభావం చూపింది. రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపవలసిన అవసరాన్ని గాంధీజీ గుర్తించారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తే రైతులు తమ సమయాన్ని, శక్తిని సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందగలరని గాంధీజీ తలపోశారు.



- నూలు వడకడం, బట్టలు నేయడం ప్రత్యామ్నాయ ఉపాధిగా గుర్తించారు. అహ్మదాబాద్‌లోని వస్త్ర పరిశ్రమ యజమానుల సహకారంతో గాంధీజీ ముందుగా ఆశ్రమంలో బట్టలు నేయడం ప్రారంభించారు.
- అయితే ఇలా చేయడం వల్ల పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూరుతుంది గానీ, రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరడం లేదని గాంధీజీ గ్రహించారు. ఇదే సమయంలో గాంధీజీకి గంగాబెహెన్ మజుందార్ అనే మహిళ పరిచయం అయ్యారు.
- గుజరాత్ రాష్ట్ర రెండో విద్యా సదస్సులో పరిచయం అయిన ఆమెకు గాంధీజీ సంప్రదాయ పద్ధతిలో నూలు వడికే పద్ధతి అందుకు సంబంధించిన ఉపకరణాలను కనుగొనే పనిని అప్పగించారు.
- గంగాబెహెన్ గుజరాత్ అంతా తిరిగారు. అలా తిరగ్గా తిరగ్గా చివరకు ఆమెకు, బరోడా రాష్ట్రంలోని విజయపురి అనే గ్రామంలో చరఖా కనిపించింది. ఆ గ్రామంలోని చాలా ఇళ్లలో చరఖాలున్నాయి. కానీ నిరుపయోగంగా మూలన పడి ఉన్నాయి.
- గంగాబెహెన్ గ్రామస్థులతో మాట్లాడారు. నూలు వడికేందుకు పత్తిని ఇచ్చి వడికిన నూలు కొనుగోలుకు భరోసా ఇస్తే, మూలన పడేసిన చరఖాలను బయటకు తీసి మళ్లీ నూలు వడికేందుకు గ్రామస్థులు సంసిద్ధతను వ్యక్తపరిచారు. ఈ శుభ సమాచారాన్ని గంగాబెహెన్ తెలిపారని గాంధీజీ పేర్కొన్నారు.
- గాంధీ, గంగాబెహెన్, మదన్‌లాల్ గాంధీ లాంటి విశ్వసనీయ సహచరుల సహకారంతో ఆశ్రమంలో చేతితో నూలు వడకడం, నేత నేయడం ప్రారంభించారు.
- గాంధీజీ ఖాదీని ముందుగా ఆశ్రమంలో ప్రయోగాత్మకంగా పరిశీలించి చూశారు. ఆ తర్వాతనే దేశ వ్యాప్తంగా ఉద్యమం ముందుకు తీసుకెళ్లారు.
- చేతితో వడికిన నూలుతో నేసిన వస్త్రానికి గాంధీజీ 'ఖాదీ' అని నామకరణం చేశారు.
- అంతేకాకుండా దానికొక విశిష్ట తత్వాన్ని జోడించి కాంగ్రెస్ ఉద్యమానికి కొత్త కార్యక్రమాన్ని ఇచ్చారు.

'యోజన' సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు బీఈ/బీటెక్ ప్రవేశాలు

**హైదరాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఓయూ)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సులు:** బీఈ/బీటెక్ లేటరల్ ఎంట్రీ ఫర్ వర్కింగ్ ప్రొఫెషనల్స్ (డిప్లొమా హోల్డర్స్)
- **బ్రాంచ్‌లు:** సివిల్, మెకానికల్ కంప్యూటర్ సైన్స్
- **అర్హతలు:** అభ్యర్థులు కనీసం 45 శాతం మార్కులతో సంబంధిత బ్రాంచీలో ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం ఏడాదిపాటు ఫుల్‌టైం పని అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 20
- **వెబ్‌సైట్:** www.uceou.edu

### టెక్నీషియన్ పోస్టులు

**ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ అండ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** సైంటిస్ట్ సీ (మెడికల్/నాన్ మెడికల్), అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నీషియన్ సీ (ల్యాబ్ టెక్నీషియన్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఈ-మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** జూన్ 16
- **వెబ్‌సైట్:** https://main.icmr.nic.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1ః ఎకానమీ, డీఎస్సీః జాగ్రఫీ

# దేశంలోనే వేగవంతమైన సోలార్ బోటును ప్రవేశపెట్టిన రాష్ట్రం?

## కరెంట్ అఫైర్స్

1. సమర్ క్షిపణి వ్యవస్థను ఏ దేశ వాయు రక్షణ దళం విజయవంతంగా ప్రయోగించింది?
   1) శ్రీలంక 2) ఇండియా
   3) రష్యా 4) పాకిస్థాన్
2. సాంకేతిక అభివృద్ధి, వినూత్న పరిష్కారాల కోసం భారత నావికాదళం ఏ ఐఐటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?
   1) గువాహటి 2) ఢిల్లీ
   3) కాన్పూర్ 4) మద్రాస్
3. రూవెన్ అజార్ ఇటీవల ఏ దేశం నుంచి భారతదేశానికి రాయబారిగా నియమితులయ్యారు?
   1) ఇజ్రాయెల్ 2) పాకిస్థాన్
   3) చైనా 4) కెనడా
4. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రమైన స్వర్వేద్ మహామందిర్ ఎక్కడ ప్రారంభించారు?
   1) వారణాసి 2) చెన్నై
   3) జైపూర్ 4) పాట్నా
5. అంటార్కిటికాలో ఎత్తయిన శిఖరం 'మౌంట్ విన్సన్'ను ఇటీవల విజయవంతంగా అధిరోహించిన భారతీయుడు ఎవరు?
   1) ఎ.సిన్హా 2) ధర్మ శక్తి
   3) షేక్ హసన్ ఖాన్ 4) రాకేష్ పాండే
6. విజయ్ హజారే ట్రోఫీ 2023 టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
   1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
   3) హర్యానా 4) రాజస్థాన్
7. ఆల్ ఇండియా అమెచ్యూర్ గోల్ఫ్ చాంపియన్‌షిప్‌లను గెలుచుకున్న మొదటి నేపాల్ ఆటగాడు ఎవరు?
   1) విజయ్ భాస్కర్
   2) వినయ్ కుమార్
   3) ఆనంద్ కుమార్
   4) సుభాష్ తమంగ్
8. ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్ కొత్త కెప్టెన్ ఎవరు?
   1) సూర్యకుమార్ యాదవ్
   2) హార్దిక్ పాండ్య
   3) బుమ్రా 4) కేఎల్ రాహుల్
9. అండర్-19 ఆసియా కప్ 2023 టైటిల్‌ను మొదటిసారి ఏ దేశ క్రికెట్ జట్టు గెలుచుకుంది?
   1) బంగ్లాదేశ్ 2) యూఏఈ
   3) శ్రీలంక 4) నేపాల్
10. అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను అత్యధికసార్లు (8 సార్లు) గెలుపొందిన దేశం ఏది?



   1) బంగ్లాదేశ్ 2) ఇండియా
   3) పాకిస్థాన్ 4) మయన్మార్
11. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) డిసెంబర్ 16 2) డిసెంబర్ 17
   3) డిసెంబర్ 18 4) డిసెంబర్ 19
12. దేశంలోనే వేగవంతమైన సోలార్ బోటు (BARRACUDA)ను ప్రవేశపెట్టిన రాష్ట్రం?
   1) కేరళ 2) ఉత్తరప్రదేశ్
   3) పశ్చిమ బెంగాల్ 4) ఒడిశా
13. దేశంలో మొదటి సోలార్ నగరంగా ఏ నగరం నిలిచింది?
   1) ముంబయి 2) సాంచీ
   3) వారణాసి 4) కొచ్చి
14. పవర్ ఆఫ్ వన్ అవార్డు 2023 విజేత ఎవరు?
   1) బాన్‌కీ మూన్
   2) మిర్సద్ కోలా కవిచ్
   3) కిమ్‌సూక్, మిరోస్లావ్లజ్
   4) పైవారందరు
15. ఇటలీస్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు 2023 విజేత ఎవరు?
   1) కబీర్ బేడి 2) లోక్‌నాథ్
   3) జె.లహరి 4) కపిల్ త్రిపాఠీ
16. దేశంలో మొదటి సోలార్ గ్రామంగా ఏ గ్రామం నిలిచింది?
   1) మోదెర 2) గంజ్‌హమ్
   3) కోజికోడ్ 4) రిషికేశ్
17. లాజిస్టిక్స్ ఇండెక్స్ 2023లో ఏ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది?
   1) తెలంగాణ 2) ఏపీ
   3) కేరళ 4) మహారాష్ట్ర
18. 2024, 109వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఎక్కడ జరిగింది?
   1) ఉస్మానియా యూనివర్సిటీ
   2) లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ
   3) నలంద యూనివర్సిటీ
   4) బెనారస్ హిందూ యూనివర్సిటీ
19. 2023, 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఎక్కడ జరిగింది?
   1) నాగ్‌పూర్ 2) బెంగళూరు
   3) కొచ్చి 4) కోల్‌కతా
20. దేశంలో ప్రస్తుతం ఎన్ని విమానాశ్రయాల్లో 'డిజియాత్ర' సదుపాయం ఉంది?
   1) 11 2) 12
   3) 13 4) 15
21. దేశంలో 2024 నుంచి కొత్తగా ఎన్ని విమానాశ్రయాల్లో 'డిజియాత్ర' సదుపాయాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తుంది?
   1) 24 2) 25 3) 26 4) 23
22. దేశంలో ఆడపిల్లల బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్న రాష్ట్రం?
   1) మణిపూర్
   2) పంజాబ్
   3) త్రిపుర, పశ్చిమ బెంగాల్
   4) పైవన్నీ
23. దేశంలో ఆడపిల్లల బాల్య వివాహాల నివారణలో ఏ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది?
   1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
   3) కేరళ 4) గోవా
24. విజయ్ హజారే ట్రోఫీని అత్యధికంగా (ఐదు సార్లు) గెలుపొందిన జట్టు?
   1) తమిళనాడు 2) కేరళ
   3) ముంబయి 4) ఉత్తరప్రదేశ్
25. పద్మజానాయుడు హిమలియన్ జులాజికల్ పార్కు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమ బెంగాల్
   2) ఉత్తరప్రదేశ్
   3) కర్ణాటక 4) అసోం

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 1 | 4. 1 |
| 5. 3 | 6. 3 | 7. 4 | 8. 2 |
| 9. 1 | 10. 2 | 11. 3 | 12. 1 |
| 13. 2 | 14. 4 | 15. 1 | 16. 1 |
| 17. 2 | 18. 2 | 19. 1 | 20. 3 |
| 21. 2 | 22. 4 | 23. 1 | 24. 1 |
| 25. 1 | | | |

1. భారత పార్లమెంట్ ఇటీవల పోస్టాఫీస్ బిల్లు-2023కు ఆమోదం తెలిపింది, ఇది ఏ చట్టానికి సవరణ?
   1) ఇండియన్ పోస్టాఫీస్ యాక్ట్ 1899
   2) ఇండియన్ పోస్టాఫీస్ యాక్ట్ 1898
   3) ఇండియన్ పోస్టాఫీస్ యాక్ట్ 1998
   4) ఇండియన్ పోస్టాఫీస్ యాక్ట్ 1974
2. 2023లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును ఏ తెలుగు రచయితకు ప్రకటించారు?
   1) అరవింద్ కుమార్
   2) టి.పతంజలి శాస్త్రి
   3) వి.సోమేష్ కుమార్
   4) కరుణాకర్ నాయుడు
3. మొదటి ప్రపంచ ఒడియా భాషా సదస్సు ఏ నగరంలో నిర్వహించారు?



   1) పూరి 2) భువనేశ్వర్
   3) కోల్‌కతా 4) న్యూఢిల్లీ
4. భూటాన్ ప్రతిష్ఠాత్మక నేషనల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ గోల్డ్ విజేత ఎవరు?
   1) శైలజా మూర్తి 2) అమృతా శర్మ
   3) అవని ముఖర్జి
   4) పూనమ్ కేతరపాల్ సింగ్
5. భారత జాతీయ జియోసైన్స్ డేటా రిపోజిటరీ పోర్టల్‌ను ఎవరు ప్రారంభించారు?
   1) అమిత్‌షా 2) మోదీ
   3) ప్రహ్లాద్ 4) రాజ్‌నాథ్
6. దేశంలోనే అత్యంత వేగవంతమైన సోలార్ ఎలక్ట్రిక్ బోట్ 'బర్రాకుడా'ను ఎక్కడ ఆవిష్కరించారు?
   1) విశాఖపట్నం 2) పనవళి
   3) కొచ్చి 4) కన్నూరు
7. అంతర్జాతీయ సంఘ ఫోరమ్ (ISF) 2023ను ఎవరు ప్రారంభించారు?
   1) మైతాన్ సింగ్ 2) అవరోధ
   3) దలైలామా 4) అమోగ్ పాండే
8. ఏ కులాలకు చెందిన బెంగాళీలను ఎస్సీలుగా పరిగణించాలని జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దేశించింది?
   1) అరవఖ 2) నమసుద్ర
   3) హేమస్ 4) రొమాకో
9. 2023 మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు గ్రహీతలు ఎవరు?
   1) సాత్విక్ సాయిరాజ్-పవన్ కుమార్
   2) సాత్విక్ సాయిరాజ్-చిరాగ్
   3) అర్వింద్-చిరాగ్
   4) పద్మరాజ్-అనురాగ్ శర్మ
10. మొదటి ఖేలో ఇండియా పారాగేమ్స్ 2023 లో పతకాల పట్టికలో ఏ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది?
   1) హర్యానా 2) తమిళనాడు
   3) ఉత్తరప్రదేశ్ 4) కేరళ
11. పురుషుల FIH ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ 2023గా ఎంపికైన భారత హాకీ ఆటగాడు ఎవరు?
   1) హర్లోప్ సింగ్
   2) అర్వింద్ కుమార్
   3) హార్దిక్ సింగ్
   4) ఉత్తమ్ కుమార్
12. అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
   1) డిసెంబర్ 18 2) డిసెంబర్ 19
   3) డిసెంబర్ 20 4) డిసెంబర్ 21
13. మహిళల FIH ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ 2023గా ఎంపికైన హాకీ క్రీడాకారిణి ఎవరు?
   1) క్వాండెవార్డ్ 2) సవితా పునియా
   3) అక్షర పటేల్ 4) దియా మీర్జా
14. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎవరు ఎన్నికయ్యారు?
   1) భూపేశ్ బగల్ 2) రమణ్ సింగ్
   3) అశోక్ గెహ్లాట్ 4) అర్వింద్ పాండే
15. 'కునో వన పండగ' ఏ రాష్ట్రంలో నిర్వహిస్తారు?
   1) తమిళనాడు 2) అసోం
   3) మధ్యప్రదేశ్ 4) త్రిపుర
16. 'సీఎం విత్ పీపుల్' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు?
   1) అసోం 2) ఏపీ
   3) తమిళనాడు 4) గోవా
17. ఈజిప్టు అధ్యక్షుడిగా మూడోసారి ఎవరు ఎన్నికయ్యారు?
   1) విరాఫ్ మాత 2) అబ్దుల్ ఫతహ్
   3) అబ్దుల్ రజాక్ 4) అవిర్ మోలఖ్
18. ఒకే ఏడాదిలో 100 మిలియన్ల మంది ప్రయాణికులను తీసుకెళ్లిన తొలి భారతీయ విమానయాన సంస్థగా ఏది అవతరించింది?
   1) ఎయిర్ ఇండియా 2) ఇండిగో
   3) జెట్‌వే 4) ఆయుష్ వేస్
19. భారతదేశంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏ రాష్ట్రం నిలిచింది?
   1) కేరళ 2) తెలంగాణ
   3) గుజరాత్ 4) ఉత్తరప్రదేశ్
20. 2023 గుడ్ గవర్నెన్స్ వీక్‌ను ఎవరు ప్రారంభించారు?
   1) జితేంద్ర సింగ్ 2) అమిత్‌షా
   3) మోదీ 4) రాజ్‌నాథ్ సింగ్
21. ఆర్కిటిక్‌కు భారతదేశం మొదటి శీతాకాలపు శాస్త్రీయ యాత్రను ఎవరు ప్రారంభించారు?
   1) అశ్విని వైష్ణవ్ 2) కిరణ్ రిజిజు
   3) నితిన్ గడ్కరీ
   4) పీయూష్ గోయల్
22. ఇటీవల ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారత్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోసం ఎన్ని మిలియన్ డాలర్ల రుణాన్ని ఆమోదించింది?
   1) 250 2) 350
   3) 120 4) 170
23. ఖేలో ఇండియా క్రీడలు 2024 ఏ రాష్ట్రంలో నిర్వహించారు?
   1) కేరళ 2) ఉత్తరప్రదేశ్
   3) తమిళనాడు 4) గుజరాత్
24. ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచిన పాట్ కమ్మిన్స్‌ను ఏ జట్టు కొనుగోలు చేసింది?
   1) సన్‌రైజర్స్ హైదరాబాద్
   2) ఢిల్లీ క్యాపిటల్స్
   3) ముంబయి ఇండియన్స్
   4) చెన్నై సూపర్ కింగ్స్
25. ఇటీవల కళ్యాణ చాళుక్య రాజవంశానికి చెందిన 900 సంవత్సరాల నాటి కన్నడ శాసనం ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
   1. తమిళనాడు 2. కర్ణాటక
   3. తెలంగాణ 4. కేరళ
26. ఇండియా టీబీ రిపోర్ట్ 2024 ప్రకారం 2015 నుంచి టీబీ సంభవం ఎంత శాతం తగ్గింది?
   1. 16 శాతం 2. 25 శాతం
   3. 28 శాతం 4. 36 శాతం

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 2 | 4. 4 |
| 5. 3 | 6. 2 | 7. 3 | 8. 2 |
| 9. 1 | 10. 1 | 11. 3 | 12. 3 |
| 13. 1 | 14. 2 | 15. 3 | 16. 3 |
| 17. 2 | 18. 2 | 19. 4 | 20. 1 |
| 21. 2 | 22. 1 | 23. 3 | 24. 1 |
| 25.3 | 26.1 | | |


సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639